క్లుప్తంగా

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 14న ఆవిష్కరించనున్న శ్రీవిద్యా సరస్వతీదేవి విగ్రహావిష్కరణ కరపత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, అభినవయూత్ అధ్యక్షుడు వర్కాల గణేశ్‌కుమార్, ఉపాధ్యక్షుడు జోగు రవీందర్, సహాయ కార్యదర్శి వేముల నరేశ్, కోశాధికారి వల్లాల బాలరాజు, సభ్యులు సుంకి సాయికుమార్, గుజ్జ పద్మరుషి పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రం

భువనగిరిటౌన్ : కేంద్రంలో ఉన్న బీజేపీ ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ అన్నారు. ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఆదివారం విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్, నాయకులు లతీఫ్, ఉమార్ ఎస్‌కే ఇమామ్ పాషా, మీర్ యూసుఫ్ అలీ, ఎండీ ముక్తార్ హుస్సేన్, ఎండి పాషా, జాకీర్, అబీద్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : పట్టణ కేంద్రంలోని శ్రీ కృష్ణ దేవాలయంలో ఆదివారం శ్రీ వీరభద్ర యాదవ సంఘం కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్లపు బాలమల్లు, ఉపాధ్యక్షుడిగా కడారి మల్లేశం, కార్యదర్శి నక్కల జగదీశ్, కోశాధికారిగా వనగంటి కృష్ణ స్వామి, కార్యవర్గ సభ్యులుగా రాసాల రాజు, కడారి పర్వతాలు, వల్లపు అశోక్, కడారి వీరమల్లు, గౌరవ సలహాదారులుగా శెట్టి బాలయ్య యాదవ్,నాయిని కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉచిత వైద్యశిబిరం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు నిత్యానంద, జయమ్మ, ప్రియానంద, ఇమ్మడి నగేష్, వేణు, బాలు, సుభాష్, విగ్నేష్, కిషోర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

13న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

చౌటుప్పల్ : ఈనెల 13న మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధసంఘాల ప్రతినిధులు, అభిమానులు సకాలంలో హాజరుకావాలన్నారు.

ఇసుక లారీ పట్టివేత

రామన్నపేట : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. మండలంలోని బి.తుర్కపల్లి గ్రామశివారులో డంప్ చేసిన ఇసుకను లోడ్ చేసుకుని బయలుదేరిన లారీని ఆర్ఐ మర్రి రాజశేఖర్ తన సిబ్బందితో పట్టుకున్నారు. లారీని, డ్రైవర్ మహేష్‌ను పోలీసులకు అప్పగించారు. ఆర్ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు.

కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

బొమ్మలరామారం : మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం కొనసాగాయి. ఉత్సవాల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ ఏర్వ హేమంత్ రెడ్డి, యంజాల కళ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, సిల్వేరు రాజమల్లారెడ్డి, చీర సత్యనారాయణ, యావపూర్ రాజు నాయక్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

మొబైల్ షాపు యజమానుల సమస్యలపై సమావేశం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మొబైల్ షాపుల యజమానుల సమస్యలపై ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. మార్వాడి షాపుల యజమానులు మొబైల్ షాపులను హోల్‌సేల్ వ్యాపారంగా మాత్రమే నిర్వహించుకోవాలని తీర్మానించారు. కాగా తమ వద్ద మొబైల్ సామగ్రి తీసుకెళ్లడం లేదని మార్వాడి మొబైల్ షాపుల యజమానులు ఫిర్యాదు చేశారు. బయటి నుంచి వస్తువులు తెచ్చుకుని స్థానిక మొబైల్ షాపుల యజమానులు రిపేర్లు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, బొల్లు యాదగిరి, గౌరు శ్రీను, గుండగోని రామచంద్రు గౌడ్, కె.నాగార్జున్ రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, బుర్ర శ్రీను, దామరోజు సత్యనారాయణచారి పాల్గొన్నారు.

వంతెనలు పూర్తయ్యేదెప్పుడో..?

- ఇంద్రపాలనగరం- కమ్మగూడెం మధ్య చేపట్టిన వంతెనల నిర్మాణాలు
- ఏడాది గడుస్తున్నా పూర్తికాని వైనం
- ప్రయాణికులకు తప్పని అవస్థలు



ఇంద్రపాలనగరం - కమ్మగూడెం గ్రామాల మధ్య నిర్మాణంలో వంతెన



నిలిచిన అప్రోచ్‌రోడ్డు పనులు

రామన్నపేట : చిట్యాల-భువనగిరి రోడ్డులో కమ్మగూడెం శివారులో చేపట్టిన వంతెనల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచి పోయాయి. నిర్మాణ పనులు పూర్తికాక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చిట్యాల-భువనగిరి మార్గంలో రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం - వలిగొండ మండలం కమ్మగూడెం గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ కల్వర్టులు ఉన్నాయి. కొద్దిపాటి వర్షం కురిసినా లో లెవల్ కల్వర్టుపై నుంచి వరద నీరు పారుతుండడంతో రాకపోకలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ వర్షాలు కురిసినప్పుడు కల్వర్టు మునిగిపోయి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈ ఇబ్బందులను తొలగించేందుకు గత ప్రభుత్వం ఈ కల్వర్టులున్న ప్రాంతంలో 12మీటర్ల వెడల్పు, 2మీటర్ల ఎత్తులో రెండు వంతెనలను నిర్మించేందుకు రూ. కోటి 38లక్షలు మంజూరు చేసింది. వరద నీరు సాఫీగా పోవడానికి వీలుగా మధ్యలో 6 మీటర్ల వెడల్పు, 2మీటర్ల ఎత్తు ఉండే విధంగా వెంట్(తూము)ను డిజైన్ చేశారు. మంజూరైన నిధులతో ఆర్ అండ్ బీ అధికారులు టెండర్లు పిలిచి గతేడాది నిర్మాణ పనులు ప్రారంభించారు.

అసంపూర్తిగా నిర్మాణ పనులు

గతేడాది కురిసిన వర్షాల కారణంగా వంతెనల నిర్మాణ పనులు కొంత ఆలస్యమయ్యాయి. గ్రావెల్(మొరం)పోసి తొక్కించి వదిలేశారు. 400మీటర్ల పొడవులో వేయాల్సిన అప్రోచ్‌రోడ్డు పనులు సైతం ఇంకా పూర్తి కాలేదు. మెటల్‌వేసి బీటీ పరచాల్సి ఉంది. అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తయితే వాహనదారుల ఇబ్బందులు తొలగనున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిలిచిన వంతెన పనులను త్వరితగతి పూర్తి చేయించాలని పలువురు కోరుతున్నారు.

త్వరలో పనులు పూర్తి చేయిస్తాం



వంతెనల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అప్రోచ్ రోడ్డు పనులు సగంలో ఉన్నాయి. అప్రోచ్‌రోడ్డు కోసం పోసిన మొరం గట్టి పడాల్సి ఉంది. మొరం కంప్యాక్షన్ వచ్చిన తరువాత మెటల్ పనులు ప్రారంభిస్తాం. అనంతరం బీటీ వేయడం జరుగుతుంది. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయించి వంతెనలను అందుబాటులోకి తీసుకొస్తాం.

– లింగయ్య, ఆర్అండ్‌బీ ఏఈ, చౌటుప్పల్

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



యాదగిరిగుట్ట రూరల్ : నియామక పత్రాన్ని అందజేస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రామాజీపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చూపిస్తుందన్నారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆరె స్వామి గౌడ్‌ను, కన్వీనర్ గా నమిల వెంకటరాజు, కార్యదర్శిగా మొగిలిపాక భాస్కర్, మధిర గ్రామమైన అహ్మద్‌నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా యాట పరుశురాం, సెక్రటరీ జనరల్ గా పెరుమాండ్ల ముత్యాలును ఎన్నుకుని నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, పాల సంఘం చైర్మన్ జాగిల్లపురం దశరథ, గడ్డం దేవేందర్, కల్లూరి రఘుపతి రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

పూర్ణగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో పూజలు

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలోని పూర్ణగిరి శ్రీ లక్ష్మీనర్సింహ స్వామిని ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వామివారి ఉపాసకులు బత్తిని రాములు, ఎల్లంల జంగయ్య పాల్గొన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా గిరిప్రదక్షిణ పూర్ణగిరి దేవాలయంలో ఆదివారం స్వాతి నక్షత్రం సందర్భంగా గిరిప్రదక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జోషి పవన్ కుమార్ శర్మ, జంగయ్య, లక్ష్మీనారాయణ గౌడ్ పాల్గొన్నారు.



స్వామివారి చిత్రపటం అందజేస్తున్న రాములు

ఎమ్మెల్యేకు వినతి..

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి పాదాల మెట్ల దారిని తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ సీస కృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆదివారం వినతిపత్రం అందజేశారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి



భువనగిరి : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్



బొమ్మరామారం : గాంధీ విగ్రహం ఎదుట జాతీయ జెండాలతో బీజేవైఎం నాయకులు



భూదాన్‌పోచంపల్లి : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

భువనగిరి : మహనీయులను యువత ఆదర్శంగా తీసుకొని వారు చూపిన మార్గంలో నడవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని మహనీయుల విగ్రహాలను శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. అంతకు ముందు మహనీయుల విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, యువ మోర్చా అధ్యక్షుడు కానుకుంట్ల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు కోళ్ల బిక్షపతి, పోకల రవీందర్,పాదరాజు ఉమాశంకర్, బలరాం,పట్నం కపిల్, జనగాం నర్సింహ చా రి,శ్రీ శైలం, వెంకటేష్, మహమూద్, సతీష్, మల్లేష్, మల్లికార్జున్, ప్రవీణ్, శ్రీధర్, సాయికిరణ్ పాల్గొన్నారు.

'హర్ ఘర్ తిరంగా'ను విజయవంతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, మండల అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ అన్నారు. ఆదివారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని శుభ్రం చేసి పూలమాలలు వేశారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు. ఇంటింటా జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, నాయకులు తండ రమేశ్, కట్కం జ్ఞానేశ్వర్, వలందాస్ మహేందర్, చెరుకు గణేశ్ పాల్గొన్నారు.

బొమ్మరామారం : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేసి పూలతో అలంకరించారు.అనంతరం జాతీయ జెండాలను ప్రదర్శించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కెర్ల గణేష్, బీజేపీ మండల కార్యదర్శి భీమారి రాజు, ఉపాధ్యక్షుడు భాస్కర్, జగ్గర్ల ఆనంద్ గౌడ్, భాస్కర్, బైరగోని మహేష్ గౌడ్, పాలపు రాజు, డాక్టర్ పాండు, సాయి, బండి మధు, చోటు, కేశవదాస్ సాయి,జూపల్లి భాస్కర్, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవం

భువనగిరి : పట్టణంలోని అర్బన్‌కాలనీలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. శివసత్తులు పూనకాలు, డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. వేడుకలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగళ్లపల్లి రవికుమార్,కడారి వినోద్, కుశంగుల రాజు,జహంగీర్, సాయికిరణ్, హమీద్, శ్రవణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీబీరప్పస్వామి, కామరాతిదేవి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలతో మహిళలు నెత్తిన బోనాన్ని ఎత్తుకుని ప్రదర్శనగా వచ్చి స్వామివారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గొరిగె నర్సింహ, జెట్ట రాజు, మైల భీములు, తంగెళ్ల దశరథ, కాలిన సత్యం, ఐలయ్య, రాజు, మల్లేశ్, బుగ్గ లక్ష్మయ్య, వినోద్, జంగులు పాల్గొన్నారు.

పల్లివాడలో..

రామన్నపేట : మండలంలోని పల్లివాడ గ్రామంలో బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పించారు.

గుండాల: మండలంలోని రామారం, పాచిల్ల, పెద్ద పడిశాల గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతలకు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



భువనగిరి : పోచమ్మ తల్లి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



ఆత్మకూరు(ఎం) : కప్రాయపల్లిలో..



గుండాల: బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని అంబోతుతండాలో ఆదివారం రేణుకాఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహించారు. అడ్డగూడూరులోని బీరప్ప, ముత్యాలమ్మ దేవతలకు బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను అమ్మవారికి సమర్పించి నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు.



సంస్థాన్ నారాయణపురం: బోనాలు ఎత్తుకుని వస్తున్న గిరిజన మహిళలు



రామన్నపేట : పల్లివాడలో..



అడ్డగూడూరులో..

బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత



భువనగిరి రూరల్ : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల పీఏసీసీఎస్ పరిధిలోని రాంచంద్రాపురం గ్రామ సభ్యుడు ఉగ్గి శ్రీశైలం ఇటీవల మృతి చెందాడు. పీఏసీసీఎస్ తరఫున రూ.30 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ మండడి లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భువనగిరి సావిత్రమ్మ, సీఈఓ దంతూరి నర్సింహ, గుర్రరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన మంగ వినయ్ ఇటీవల మృతి చెందాడు. అతడితో చదువుకున్న మిత్రులు రూ. 20 వేలు సమకూర్చి ఆదివారం మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని ఆరూరు గ్రామానికి చెందిన పురుమ కృష్ణ ఇటీవల మృతి చెందాడు మాజీ జెడ్పీటీసీ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేలు, బీజేపీ జిల్లా నాయకుడు సీఎన్ రెడ్డి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వాకిటి శరత్, పవన్ రెడ్డి, నర్సింహ, ముత్యాలు, కరుణాకర్, నవీన్, దుబ్బ శ్రీకాంత్, భాస్కర్, రాజు, సలీం, విక్రమ్,యాదయ్య, పజిల్, భిక్షపతి, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన చింతం పాండు అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీర్ల యవసేనా నియోజకవర్గ అధ్యక్షుడు జూపల్లి శ్రీకాంత్ ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జూపల్లి వీరేష్,డోకూరి ఉపేందర్, చింతం రమేష్ చంద్రమౌళి, కొమరయ్య, మల్లయ్య,రాములు, శ్రీనివాస్, భాను పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన యాట వేణు ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం రూ. 15వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షుడు చెరుకు శ్రీనువాస్, మురళీకృష్ణ, పైళ్ల దామోదర్‌రెడ్డి, రాజు, మహేష్, చిత్తార్ల అనిల్, యాస మహేందర్‌రెడ్డి, గుండెగాని కిరణ్, యాస సుభాష్‌రెడ్డి, నాతి మల్లికార్జున్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా..

అడ్డగూడూరు : మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 1991-92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు. మండల పరిధిలోని చొల్లరామరం గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకట్‌రెడ్డితో పాటు చదువుకున్న స్నేహితులు ఆదివారం అతడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుస్స రామస్వామి, తీగల నర్సిరెడ్డి, ఎస్ .కె జహంగీర్,నీరబోయిన క్రిష్ణయ్య పాల్గొన్నారు.



అడ్డగూడూరు : ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు



ఆత్మకూరు(ఎం) : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల నూతన కమిటీని ఆదివారం ఆ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్, లింగస్వామి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడిగా కొప్పు సంజీవ్, ఉపాధ్యక్షుడిగా సిరిపంగి మధు, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర సాయికుమార్, కార్యదర్శులుగా ఎర్రోళ్ల శ్రీకాంత్, గడ్డం ఇస్తారి, కోశాధికారిగా నల్ల రామకృష్ణ, గౌరవ అధ్యక్షులుగా సిరిపంగి కిరణ్, ఏర్పుల సురేష్, నకిరేకంటి సందీప్, గడ్డం రాజును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జలంధర్, శ్రీను, శాంతికుమార్, సందీప్, శివాజీ, నరేష్, సుందర్ పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి



ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

భూదాన్‌పోచంపల్లి : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని వంకమామిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సురమాంభ సమేత శ్రీ కంత మహేశ్వరస్వామి, శ్రీ రేణుకా ఎల్లమ్మ, వనం మైసమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సుర్వి సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్, మునుకుంట్ల రామచంద్రం, బొడిగె మల్లయ్య, సుర్వి శివ, బొడిగె శివ, రామశర్మ, బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, గడ్డం రాజు, బొడిగె నాగార్జున పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న రాగీరు కిష్టయ్య

చౌటుప్పల్ రూరల్: కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కిష్టయ్య అన్నారు. మండలంలోని నేలపట్ల గ్రామంలో గీతకార్మిక సంఘం నాయకుడు దబ్బటి చిత్తారి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గీతకార్మికుల సమస్యల పరిష్కారం కోసం చిత్తారి నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి అంతటి అశోక్, అధ్యక్షుడు పబ్బతి వెంకటయ్య, గుండు మల్లయ్య, పబ్బు నర్సింహ్మ, చొట వేణు, చొట శివకుమార్, గంగాపురం నగేష్, గుండు రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

• రోడ్డు పక్కనే భవన నిర్మాణ వ్యర్థాలు



భువనగిరి మున్సిపాలిటీలో జరిగే ఇంటి నిర్మాణాల వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడే పడేస్తున్నారు. ఖాళీ ప్రదేశాలు.. ఆఖరికి రోడ్లను కూడా వదలకుండా వ్యర్థాలు పడేసి వెళ్తున్నారు. పట్టణంలోని హుసెనాబాద్, నల్లగొండ రోడ్డు, పెద్ద చెరువు సమీపాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు డంప్ చేస్తుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని పర్యవేక్షించాల్సిన మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. - భువనగిరి టౌన్

ర్యాలీని విజయవంతం చేయాలి

వలిగొండ : ఈ నెల 13 న హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి గ్రామ గ్రామం నుంచి మాదిగలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంత చేయాలన్నారు. కార్యక్రమంలో పల్లెర్ల రాం చెంద్రమ్, దుబ్బ దానయ్య, సలిగంజి భిక్షపతి, నల్ల స్వామి, అరుణ్ కుమార్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నిప్పంటుకుని మర్రి చెట్టు దగ్ధం



దగ్ధమవుతున్న మర్రి చెట్టు

గుండాల : మండలంలోని నూనెగూడెం గ్రామ ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో గల మర్రి చెట్టుకు నిప్పంటుకుని దగ్ధమైంది. వివరాల ప్రకారం.. గ్రామంలో ఆదివారం బోనాల పండుగ సందర్భంగా భక్తులు ముత్యాలమ్మ ఆలయ సమీపంలో ఊదుబత్తీలు, దీపాలు వెలిగించారు. ఆలయ ఆవరణలోని మర్రి చెట్టుకు ఉన్న ఎండిపోయిన ఊడలకు నిప్పు అంటుకొని పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో గ్రామస్తులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైరింజన్ వచ్చినప్పటికీ ఆలయం దగ్గరకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో మర్రి చెట్టు పూర్తిగా దగ్ధమైందని గ్రామస్తులు తెలిపారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామ మాజీ సర్పంచ్ జోగు శ్రీశైలం మృతి చెందాడు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం శ్రీశైలం మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, కొర్న నరేష్, ఇమ్మడి దశరథ గుప్తా తదితరులు పాల్గొన్నారు.